ప్రకాశం జిల్లా                                                                                                    తేది:02.04.2025

**ప్రశాంతంగా ముగిసిన గౌరవ రాష్ట్ర మంత్రి శ్రీ నారా లోకేష్ గారి పర్యటన: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్, ఐపీఎస్., గారు**

ప్రకాశం జిల్లా, పిసి పల్లి మండలం, దివాకరపల్లె గ్రామం వద్ద ఏర్పాటు చేయనున్న రిలయన్స్ సీబీజీ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి శ్రీ నారా లోకేష్ గారు విచ్చేసిన సందర్భంగా హెలిప్యాడ్ ఏరియా వద్ద ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్, ఐపీఎస్.,గారు మర్యాద పూర్వకంగా కలిశారు. తదుపరి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని మరియు సభకు గౌరవ మంత్రి వర్యులు పాల్గొని తిరిగి బయలుదేరారు. ముందుగా హెలిప్యాడ్, వి.ఐ.పి రూట్, బందోబస్తు, సభా వేదిక, డ్రోన్ కెమెరాలతో చుట్టూ ఉన్న ప్రదేశాన్ని, పార్కింగ్ ప్రదేశాలను మరియు భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ గారు పరిశీలించి అధికారులకు పలు సూచనలు తెలియచేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన బందోబస్తు మరియు భద్రతా ఏర్పాట్లు చేసి గౌరవ మంత్రి గారి పర్యటన విజయవంతంగా నిర్వహించడమైనది. బందోబస్తుల పాల్గొన్న పోలీస్ సిబ్బందిని ఎస్పీ గారు అభినందించారు.







Reliance

Reliance


